# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం


కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్


రాయదుర్గం టౌన్: వైద్య సేవలను పరిశీలిస్తున్న కాపు భారతి, పొరాళ్ల శిల్ప, గౌని ఉపేంద్రరెడ్డి


వజ్రకరూరు: మహిళలకు జగనన్న ఆరోగ్య సురక్ష కేస్ షీట్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

- ప్రతి పేద వాడికి ఖరీదైన అందించడమే లక్ష్యం
- 45 రోజుల పాటు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు
- మంత్రి కేవీ ఉషశ్రీచరణ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

**కళ్యాణదుర్గం:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందజేయడంతో పాటు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టారని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. మండలంలోని గరుడాపురం గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్షా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. ప్రతి పేదవాడికీ ఖరీదైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రజా ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందన్న సంకల్పంతో సీఎం వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. శనివారం నుంచి 45 రోజుల పాటు క్యాంపులు నిర్వహిస్తామన్నారు. గత టీడీపీ ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై చెలగాటం ఆడిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మారుతమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సుజాత, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీఓ సాలమాన్, సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న, డాక్టర్లు శివకుమార్, ప్రసన్నకుమార్, విజయేంద్ర, స్వప్న, ఏపీ ఎన్జీఓ నాయకుడు మాధవ, నాయకులు హనుమంతరాయుడు, జయరాములు, వెంకటేశులు, కొల్లప్ప, ఈరన్న, మహేష్, రామచంద్ర, నాగేంద్ర, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

**కుందుర్పి:** ప్రజలందరికీ ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. శనివారం మండలంలోని ఎనుములదొడ్డిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంత్రి ప్రారంభించారు. గ్రామంలో క్యాంపు నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రత్యేక వైద్యులతో రోగులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయకుమారి, ఎంపీడీఓ వెంటనాయుడు, డాక్టర్ అనూష, సీడీపీఓ వనజ అక్కమ్మ, జెడ్పీటీసీ రాధాస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మహదేవమ్మ, బొమ్మలింగ, తిప్పేస్వామి, విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శెట్టూరు మండలంలోని చిన్నంపల్లి, బ్రహ్మసముద్రం మండలంలోని ఖైరసముద్రం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.

### ఇంటింటా ఆరోగ్య భాగ్యం

**ఉరవకొండ:** వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని, అందరికీ సంపూర్ణ ఆరోగ్యభాగ్యమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శనివారం ఉరవకొండ పట్టణంలోని సచివాలయం-2 పరిధిలోని ప్రభుత్వ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో జగనన్న సురక్ష హెల్త్ క్యాంపును ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే విశ్వ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష క్యాంపులో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి బీపీ, షుగర్ తదితర పరీక్షలు జరిపించుకున్నారు. క్యాంపులో ఎంతో అనుభవం కల్గిన డాక్టర్లతో వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలుసద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బుకొఠారి, ఎంపీడీఓ అమృతరాజ్, ఎంపీపీ చందా చంద్రమ్మ, జడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, పార్టీ నాయకులు ఓబన్న, ఏసీ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

**వజ్రకరూరు:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామ సచివాలయం-2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న సదుద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష బ్రోచర్లను మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, పార్టీ రాష్ట్రకార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, ఎంపీపీ రమావత్ దేవి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, సచివాలయ కన్వీనర్లు ఉస్మాన్, రాకెట్లబాబు, సర్పంచులు మోనాలిసా, మల్లెల జగదీష్, సురేంద్ర, లక్ష్మయ్య, శివాజీనాయక్, జిల్లా అదనపు వైద్యాధికారి అనుపమజేమ్స్, వైద్యులు గంగాధర్, ఉమాదేవి, తేజశ్వి, మారుతి పాల్గొన్నారు. అలాగే విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.

### ప్రజారోగ్యానికి పెద్దపీట

**రాయదుర్గంటౌన్:** 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేవారని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి అన్నారు. పట్టణంలోని భంభం స్వామి లేఅవుట్‌లోని వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష మెగా హెల్త్ క్యాంపును మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, వైద్యుడు సందేశ్‌కుమార్‌లతో కలసి ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే ఉన్నతాశయంతో ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం శ్రీకారం చట్టారన్నారు. అనంతరం క్యాంపులో అందుతున్న వైద్య సేవలను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. కాగా పట్టణంలోని 3,4,6,7,9 సచివాలయాల పరిధిలో దాదాపు 600 మందికి వైద్య సేవలందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి మాధవరెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, కౌన్సిలర్లు శారదాదేవి, గౌని లావణ్య, శ్రీలక్ష్మి, పొరాళ్ల గోవింద రాజులు, బండి అజయ్, డిష్ గోవిందు, శ్రీనివాస రెడ్డి, కొంతం దేవరాజు, కోఆప్షన్ సభ్యుడు నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, గోల్డ్ ఇస్మాయిల్, బషీర్ అహ్మద్, దివాకర్, గంగాధర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే గుమ్మఘట్ట మండలంలోని గోనబావి గ్రామంలో, కణేకల్లు-3 సచివాలయంలో శనివారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.

**డి హీరేహాళ్(రాయదుర్గం):** డి హీరేహాళ్ మండలం గొడిశెలపల్లిలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మెన్ కాపు భారతి పాల్గొని మాట్లాడారు.. జగనన్న అమల్లోకి తీసుకొచ్చిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.


బెళుగుప్ప: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు


కణేకల్లులో బాధితులకు టాబ్లెట్ కిట్‌ను అందజేస్తున్న అధికారులు


శెట్టూరు: ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## క్లుప్తంగా

### వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి


తెనగల్లులో కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

**కుందుర్పి:** వైఎస్సార్‌సీపీ విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా శ్రమిద్దామని మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. శనివారం మండలంలోని కరిగానపల్లి, తెనగల్లు, బెస్తర్లపల్లి లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆంధ్రాకు 'జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలి' కార్యక్రమానికి కార్యకర్తలు సంసిద్ధులు కావాలన్నారు. ముఖ్యమంత్రి ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించారని, ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేశారని వివరించాలన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, సర్పంచ్‌లు గంగాధర, మహాదేవమ్మ, వరలక్ష్మి, మమత, జేసీఎస్ కన్వీనర్ రాము, నాయకులు బొమ్మలింగ, తిప్పేస్వామి, నరసింహులు, మాజీ ఉప సర్పంచ్ కాసిం, ఎంపీటీసీ ఓంకేశ్ పాల్గొన్నారు.

### పార్టీ బలోపేతానికి కృషి


మాట్లాడుతున్న నాయకుడు శ్రీచరణ్

**శెట్టూరు:** వైఎస్సార్‌సీపీ బలోపేతానికి అందరం కృషి చేద్దామని మంత్రి ఉషశ్రీచరణ్ భర్త, వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీచరణ్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని శెట్టూరు, అయ్యగార్లపల్లి, పెరుగుపాళ్యం, లక్ష్మంపల్లి గ్రామంలోని కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించి, గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చారన్నారు. గ్రామ స్థాయి లో కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. జెడ్పీటీసీ మంజునాథ, మండల మాజీ కన్వీనర్ సోమనాథరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ తిమ్మరాజు, మార్కెట్‌యార్డు చైర్మన్ తిమ్మరాజమ్మ, వైస్ ఎంపీపీ కిష్టప్ప, నాయకులు బొమ్మజ్జి రమేష్, పోస్ట్ రామకృష్ణ, ముత్యాలు, హరనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సీసీ రోడ్లకు భూమిపూజ


భూమి పూజ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మంజునాథ

**శెట్టూరు:** మండలంలోని చిన్నంపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి జెడ్పీటీసీ మంజునాథ, వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ సోమనాథ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ తిమ్మరాజు, స్థానిక నాయకులు భూమిపూజ చేశారు. మంత్రి ఉషశ్రీచరణ్ చొరవతో గ్రామంలో సుమారు రూ.16 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మిస్తున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్, ఎంపీటీసీ నాగేష్, పోస్ట్ రామకృష్ణ, సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ మైలారి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మిలాదున్ నబీ

**కణేకల్లు:** మండలంలోని మాల్యం గ్రామంలో శనివారం మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాదున్ నబీ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. మక్కా, మదీనా నమూనాల జుల్ఫ్‌తో గ్రామంలో ఊరేగించారు. హజరత్ ఇమామ్‌వలీ దర్గా వరకూ ఊరేగింపు కొనసాగింది. అనంతరం దివానే పీరా దర్గా వద్ద మహమ్మద్ ప్రవక్త జీవితచరిత్ర గురించి వక్తలు వివరించారు. ఈసందర్భంగా దర్గా వద్ద అన్నదానం చేశారు.

### కస్తూరిబా పాఠశాల తనిఖీ


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ పుష్పావతి

**విడపనకల్లు:** మండలంలోని మాళాపురం గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల పాఠశాలను ఎంపీపీ కరణం పుష్పావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలన్నదే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. బాగా చదువుకుని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం హాస్టల్ వసతి సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచు కరణం భీంరెడ్డి, మేకల రామాంజనేయులు, ఎస్‌ఓ తులసి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం


కూడేరు: భూహక్కు పత్రాలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి


మండల ఖాజీ చాంద్‌బాషాకు నియామకపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**కూడేరు:** రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నదే ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని. అందుకే ' జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష' పథకాన్ని అమలు చేశారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎంఎంహళ్లిలో జగనన్న భూహక్కు పత్రాల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొట్టమొదట మండలంలోని ఎంఎంహల్లిలో రీ సర్వే జరిగిందన్నారు. 2,763 ఎకరాల్లో రీసర్వే చేసి 440 మంది రైతులకు భూహక్కు పత్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమణ, ఎంపీపీ నారాయణ రెడ్డి, సర్పంచ్‌లు హనుమంతరెడ్డి, ఓబుళమ్మ, ఎంపీటీసీ సభ్యుడు శివలాల్ రెడ్డి, తహసీల్దార్ శేషారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, నేతలు ఆదినారాయణ, ఎర్రిస్వామి, గంగాధర్,ఓబన్న, హనుమంతరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, రైతులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

### మైనార్టీల సంక్షేమానికి సీఎం కృషి

**వజ్రకరూరు:** మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృషిచేస్తున్నట్లు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర రెడ్డి అన్నారు. మండల ఖాజీగా టి.చాంద్‌బాషా నియామకమైన నేపథ్యంలో స్థానిక పెద్దమసీదులో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం జారీచేసిన నియామక పత్రాలను చాంద్‌బాషాకు మాజీ ఎమ్మెల్యే అందచేశారు. విశ్వ మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి సీఎం జగనన్న కృషి ఎనలేనిదన్నారు. మసీదుల మరమ్మతులకు నియోజకర్గానికి రూ.కోటి చొప్పున నిధులు విడుదల చేస్తారన్నారు. అలాగే మౌజం, ముతవల్లిలకు నెలకు రూ.15 వేలు వేతనం అంజేస్తున్నారని గుర్తుచేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేను ముస్లింలు సత్కరించారు. నూతన ఖాజీ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, మైనార్టీశాఖకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, రైతువిభాగంరాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్ ఉస్మాన్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఖాజీపీరా, మాజీ కోఆప్షన్ సభ్యుడు షెక్షావలి, పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

### సంపూర్ణ పోషణ స్టాల్స్ ప్రారంభం

**ఉరవకొండ:** రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ స్టాల్స్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. విశ్వ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలకు సంపూర్ణ పోషణ పథకం ఉపయోగపడుతుందన్నారు.

## వాల్మీకుల ద్రోహి కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం:** టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు వాల్మీకుల ద్రోహి అంటూ వైఎస్సార్ సీపీ డి హీరేహాళ్, బొమ్మనహాళ్ మండల కన్వీనర్లు ఎం.వన్నూర్‌స్వామి, రామాంజనేయులు, బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎన్‌టీ సిద్దప్ప, నాయకులు బోయ మల్లికార్జున, భూపసముద్రం మంజునాథ మండిపడ్డారు. శనివారం దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన సుమారు 300 మంది వాల్మీకులతో కలసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్వార్థ రాజకీయాల కోసం కాలవ శ్రీనివాసులు కులాన్ని అణచివేశాడన్నారు. వాల్మీకుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కాళ్ల వద్ద కులాన్ని తాకట్టుపెట్టిన దుర్మార్గుడు కాలవ అని విరుచుకుపడ్డారు. కులాన్ని అడ్డుపెట్టుకుని ఎమ్మెల్యే, ఎంపీ, చీఫ్ విప్, మంత్రిగా పదవులు అనుభవించినా, ఎంత మంది కులస్తుల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చాడో చెప్పాలని నిలదీశారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలేదీక్షల్లో వాల్మీకులంతా నా వెంటే ఉన్నారంటూ మాట్లాడుతున్నాడు. ఈ మాట మాట్లాడేందుకు సిగ్గుండాలన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు రాయదుర్గానికి ఒక్క మంచిపనైనా చేశావా అంటూ నిలదీశారు. ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోనే వాల్మీకులు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందారన్నారు. ఉమ్మడి జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్‌పర్సన్, ఏడీసీసీ చైర్‌పర్సన్, జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వాల్మీకి నామినేటెడ్ లాంటి కీలక పదవులన్నీ వాల్మీకులకు కట్టబెట్టిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. రాయదుర్గంలోనూ విప్ కాపు రామచంద్రారెడ్డి వాల్మీకుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. డి హీరేహాళ్‌లో ఎంపీపీ, మండల కన్వీనర్, బొమ్మనహాళ్‌లో వైస్ ఎంపీపీ, మండల కన్వీనర్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, పదుల సంఖ్యలో సర్పంచులు, ఎంపీటీసీలను గెలిపించుకున్న ఘనత కాపు రాయచంద్రారెడ్డిదని గుర్తుచేశారు. కాలువ హయాంలో వాల్మీకులకు చేసిన మేలు ఒక్కటి ఉంటే చెప్పాలన్నారు. జీవితంలో నిన్ను గెలిపించే పరిస్థితి ఉండబోదన్నారు. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ వాల్మీకులు నీకు గుర్తుకొస్తారా..? అంటూ నిలదీశారు. నిత్యం మీడియా ముందుకు రావడం, విప్ కాపు, సీఎం జగన్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శించడం మానుకోవాలన్నారు. నీ హయాంలో ఏం చేశావ్..? ప్రస్తుత విప్ కాపు సారథ్యంలో జరిగిన అభివృద్ధి ఏంటో చూడాలని సవాల్ చేశారు. వాల్మీకులతో ర్యాలీ చేసే అర్హత కూడా నీకు లేదన్నారు. ఊపిరి ఉన్నంత వరకు వాల్మీకులంతా సీఎం జగన్, విప్ కాపు వెంటే నడుస్తామన్నారు. మెజార్టీ వాల్మీకి కుటుంబాలన్నీ వైఎస్సార్‌సీపీ తోనే ఉంటాయనే విషయం తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం లోని ఐదు మండలాలకు చెందిన వాల్మీకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మండల కన్వీనర్ వన్నూర్‌స్వామి, చిత్రంలో వాల్మీకులు

## టీడీపీ నాయకులు మానవహక్కులు ఉల్లంఘించారు

- హిందూపురంలో శిరోముండనం ఘటనను ఖండించిన ప్రభుత్వ విప్ కాపు

**రాయదుర్గం:** టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుకు ప్రజా మద్దతు కరువవడంతో హిందూపురంలో ఆటో కార్మికులకు రూ.వెయ్యి ఆశచూపి శిరోముండనం (గుండు) కు పాల్పడడం హేయమైన చర్యఅని, బాధ్యులపై సత్వరం మానవహక్కుల ఉల్లంఘన కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపాలంటూ రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం విప్ కాపు ×సాక్షి× తో మాట్లాడారు. బలహీన వర్గాలకు చెందిన ఆటో డ్రైవర్లను లక్ష్యంగా చేసుకుని రూ.వెయ్యి అంటగట్టి.. గుండు గీయించడం అత్యంత కిరాతకమన్నారు. ఇది మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బూటకపు దీక్షలు చేస్తున్న టీడీపీ నాయకుల పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం, పోలీసులు, మానవహక్కుల సంఘానికి విజ్ఞప్తి చేశారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు దొంగల ముఠాకు అధ్యక్షుడిగా మారిపోయాడని విమర్శించారు. టీడీపీ అధికారంలో ఉన్ననాళ్లు స్కీముల్లో స్కాం లకు పాల్పడి రూ. లక్షల కోట్లు దోపిడీ చేసి సాక్షాధారాలతో పట్టుబడి చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఊచలు లెక్కిస్తున్నాడన్నారు.

### నేడు 'స్వచ్ఛతా హీ సేవ'

**కళ్యాణదుర్గం:** గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం ఉదయం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రెండు రోజుల పాటు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. గాంధీ జయంతి అనంతరం పబ్లిక్ హెల్త్ వర్కర్లకు సన్మాన కార్యక్రమం ఉంటుందని కమిషనర్ తెలిపారు.

## సంక్షిప్త సమాచారం

### ఎంపీటీసీ సభ్యుడికి పరామర్శ

**కూడేరు:** మండలంలోని జయపురానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు కురుబ నాగభూషణం కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి శనివారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, నేతలు ఎర్రిస్వామి,పెన్నోబులేసు పాల్గొన్నారు.

### పార్టీ బలోపేతానికి కృషి చేయండి

**కూడేరు:** గ్రామ స్థాయి నుంచి బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర మహిళా మోర్చ ఉపాధ్యక్షురాళ్లు మల్లేశ్వరి, సుమతి, సునీత, లక్ష్మీబాయి సూచించారు. ప్రవాస్ యోజనలో భాగంగా శనివారం కూడేరులో వారు మండల నాయకులతో సమావేశమయ్యారు.

### 2న బైబిల్ లేఖనాల పరిశోధన సదస్సు

**రాయదుర్గంటౌన్:** కేఎస్‌సీసీ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్‌గాంధీ కాలనీలో ఉన్న కింగ్ ఆఫ్ షాలేమ్ క్రైస్ట్ చర్చిలో సోమవారం చర్చి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బైబిల్ లేఖనాల పరిశోధన సదస్సు నిర్వహిస్తున్నట్లు పాస్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సదస్సులో సంఘం గొప్పదా? సంస్థ గొప్పదా? దేవుని జతపనివారు ఎవరు? అనే అంశాలపై బోధన ఉంటుందన్నారు.

### బైకు ఢీకొని చిన్నారికి గాయాలు

**కళ్యాణదుర్గం:** గుర్తు తెలియని బైకు ఢీ కొని చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్దికి చెందిన తిమ్మరాజు, వాణి కుమార్తె వైష్ణవి ఇంటి సమీపంలో ఉండగా వెనుక వైపు నుంచి గుర్తు తెలియని ద్విచక్రవాహనం ఢీ కొంది. ప్రమాదంలో చిన్నారికి కుడి కాలుకు బలమైన గాయాలయ్యాయి. తల్లిదండ్రులు చిన్నారిని కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**కంబదూరు:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలో ఈ నెల నుంచి 27వ తేదీ వరకూ నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి ఆసియా సూచించారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 3వ తేదీ కంబదూరు సచివాలయం-3, 4న కర్తనపర్తి, 5న కంబదూరు సచివాలయం-4, 6న మర్రిమాకులపల్లి, 10న ములకనూరు, 1న కురాకులపల్లి, 12న రాంపురం, 13న నూతిమడుగు, 17న పాళ్లూరు, 18న గొల్లపల్లి, 19న కంబదూరు సచివాలయం-2, 20న తిమ్మాపురం సచివాలయం-1, 25న తిమ్మాపురం సచివాలయం-2, 26న చెన్నంపల్లి, 27వ తేదీ రాళ్లఅనంతపురం సచివాలయాల పరిధిలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు.

### అంజన్నకు అభిషేకం



**బొమ్మనహాళ్:** ప్రసిద్ధి చెందిన నేమకల్లు అంజన్నకు శనివారం అభిషేకం నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### విద్యావ్యవస్థలో నూతన ఒరవడి

**బెళుగుప్ప:** గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం విద్యా వ్యవస్థలో నూతన వరవడి తీసువచ్చిందని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న అన్నారు. శనివారం స్థానిక ఎమ్మార్సీలో ఎంఈఓ మల్లారెడ్డి అధ్యక్షతన ప్రభుత్వ పాఠశాలలకు శానిటరీ సామగ్రి పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని 46 ప్రభుత్వ పాఠశాలలకు శానిటరీ వస్తువులను పంపణీ చేశామన్నారు. కార్యక్రమంలో జేఏసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు , పార్టీ మండల అధ్యక్షుడు మచ్చన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కరుణాకర్, ప్రధానకార్యదర్శి అశోక్, కార్యదర్శి వెంకటరెడ్డి, శ్రీనివాసనాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన సప్త భజన కార్యక్రమం

**బెళుగుప్ప:** వర్షాలు సమృద్ధి కురవాలని బెళుగుప్ప రామేశ్వర స్వామి ఆలయంలో వారం రోజులుగా చేపట్టిన సప్త భజన కార్యక్రమం శనివారం ముగిసింది. రామేశ్వరస్వామి ఆలయం నుంచి భక్తులు సీతారాముల చిత్రపటంతో పాదయాత్రగా భజన చేస్తూ ఏడు గ్రామాలైన తౌలుత నక్కలపల్లి, హనకనహాల్, తగ్గుపర్తి, ఎర్రగుడి, వెంకటాద్రిపల్లి, శీర్పి, ఆవులెన్న గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాలకు వెళ్లి భజనలు చేస్తూ సాయంత్రానికి బెళుగుప్పకు భజన బృందం చేరుకుంది. గ్రామ సమీపంలో భజన బృందానికి వన భోజన కార్యక్రమాలను చేపట్టి తదుపరి గ్రామంలో భజన చేస్తూ రామేశ్వరస్వామి ఆలయానికి చేరుకుని మహా మంగళ హారతి అనంతరం సప్త భజన ముగిసింది. కాగా మంచి వర్షం కురవడంతో సప్త భజన ఫలించిందని రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## హెచ్చెల్సీ ఆధునికీకరణ పనులు చేపట్టండి

**బొమ్మనహాళ్:** హెచ్చెల్సీ ఆధునికీకరణ పనులు చేపట్టాలని సీపీఐ తాలుకా కార్యదర్శి నాగార్జున అన్నారు. శనివారం బొమ్మనహాళ్ గ్రామ సమీపంలో హెచ్చెల్సీని సీపీఐ నాయకులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ హెచ్చెల్సీపై ఉన్న 13 బ్రిడ్జిలలో 9 కూలిపోయాయన్నారు. దీంతో రైతులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి హెచ్చెల్సీని ఆధునికీకరించి, నూతన బ్రిడ్జిలను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాలుకా కార్యదర్శి తిప్పేస్వామి, తాలుకా అధ్యక్షులు నరసింహులు, ధనంజయ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.